ప్రజాశక్తి
మంగళవారం 3 సెప్టెంబర్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

బిక్కుబిక్కుమంటూ..




కొల్లూరు మండలం, పెసర్లంక ప్రాంతంలో వరద ఉధృతి

- మిద్దెలపైనే లంకగ్రామాల ప్రజలు
- ఇంటి శ్లాబుల వరకు వచ్చిన వరదనీరు
- పెరుగుతున్న వరద ఉధృతి
- బలహీనపడుతున్న కరకట్టలు
- పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కృష్ణానదికి మునుపెన్నడూ లేని రీతిలో ఎగువ ప్రాంతం నుంచి వరదనీరు వచ్చింది. అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం.. ప్రకాశం బ్యారేజి నిర్మాణం జరిగాక మొదటిసారిగా అత్యధిక స్థాయిలో 11 లక్షలా 50 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు దిగువకు ప్రవహిస్తోంది. దీంతో బాపట్ల జిల్లాలోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో ఉండిపోయాయి. బయటి నుంచి రాకపోకలు స్తంభించాయి. కొల్లూరు, బట్టిప్రోలు మండలాలకు చెందిన దాదాపు 40 లంక గ్రామాల ప్రజలు ఎటు వెళ్లాలో అర్థం కాక బిక్కుబిక్కుమంటూ మిద్దెల పైన చేరి సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. కొన్ని లంకగ్రామాల్లో ఇంటి శ్లాబుల వరకు వరద నీరు చేరింది. ఇంటిలో ఉన్న గ్యాస్‌బండలు ఇంటి పైకి చేర్చి వంటలు వండుతున్నారు. కిందికి వచ్చే వీలు లేక కృష్ణా నదిలో పెరుగుతున్న వరద ఉధృతితో అత్యంత భయంకరమైన పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వరద ఉధృతికి కరకట్టలు బలహీనపడుతున్న నేపథ్యంలో దయనీయమైన స్థితిలో లంకగ్రామాల ప్రజలున్నారు. ప్రకాశం బ్యారేజీ కష్ణా నది నుంచి 11.50 లక్షల క్యూసెక్కుల వరదనీరు విడుదలవుతుండటంతో భట్టిప్రోలు మండలం, పెద్దపులివేరు వాగు కరకట్ట పొర్లిపారే అవకాశం ఉంది. దీంతో అధికారులు అక్కడికి చేరుకుని, యుద్ధ ప్రాతిపదికన ఇసుక, మట్టి, కంకర బస్తాలతో కరకట్టను ▶ 2లో



వరద పరిస్థితిని పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్



లంక గ్రామాల్లో పరిస్థితిపై మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ



వరద పరిస్థితిని సమీక్షిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య



పెసర్లంక నుంచి వెల్లటూరుకు బోటులో గ్రామస్తులను తరలిస్తున్న దృశ్యం



దర్శిలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బూచేపల్లి

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

▶ మెయిన్ 6లో



కేక్ కట్ చేస్తున్న మేయర్ సుజాత, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

'ప్రకాశం'లో తుపాన్ ప్రభావం లేదు..

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వైపు వెళ్లొద్దు
- ఎన్టీఆర్ జిల్లాకు 35 బోట్లు పంపాం..
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాలో తుపాన్ ప్రభావం లేదని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వైపు ప్రజలు వెళ్లరాదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ పరిధిలో ఎక్కువ వర్షపాతం నమోదు కావడంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. ప్రజలు అటు వైపు వెళ్లకుండా రెవెన్యూ పోలీసు ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులను సమన్వయం చేసి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టామన్నారు. తుపాన్ ప్రభావం ఎక్కువగా వున్న ఎన్‌టిఆర్ జిల్లాకు సహాయక చర్యల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నం, సింగరాయకొండ ప్రాంతాల నుంచి 35 బోట్లను పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన 25 వేల భోజన పాకెట్స్‌ను సోమవారం మధ్యాహ్నం పంపించామన్నారు. అలాగే రాత్రికి మరో 50 వేల భోజన పాకెట్స్‌ను పంపినట్లు పేర్కొన్నారు. పాలు, మంచినీరు, బ్రెడ్, వంటి నిత్యావసర వస్తువులను పంపుతున్నట్లు తెలిపారు. తుపాన్ ప్రభావం ఉన్న జిల్లాల్లో బాధితులకు సహాయం చేయటానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల
- ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
- అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పచ్చదనం పెంపొందించేందుకు వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కోరారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు డిఆర్ఆర్ మున్సిపల్ హై స్కూల్‌లో సోమవారం జరిగిన రక్తదానం, వన మహోత్సవం కార్యక్రమాలలో మాగుంట, దామచర్లతో పాటు జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నగర మేయర్ గంగాడ సుజాత, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ పాల్గొన్నారు. అనంతరం కర్నూల్ రోడ్ బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు చిన్న యోగయ్యయాదవ్, తాతా ప్రసాద్, శ్రీరామమూర్తి, కుప్పా రంగసాయి, జనసేన నాయకులు ఆలా నారాయణ, రమేష్ పాల్గొన్నారు.

కలిసి పనిచేసి.. ఎల్ఐసిని కాపాడుకుందాం

ప్రజాశక్తి -కనిగిరి

అందరూ కలసి పనిచేసి ఎల్ఐసిని కాపాడుకుందామని ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ జోనల్ కమిటీ నాయకులు కొండయ్య అన్నారు. స్థానిక ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయంలో బ్రాంచి మేనేజర్ పిసిహెచ్‌వి. సుబ్బయ్య అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు.తొలుత సీనియర్ ఉద్యోగి ఏఏవో, పి. శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎం.సుబ్బయ్య మాట్లాడుతూ నమ్మకమే పెట్టుబడిగా పెట్టి లాభాలు గడిస్తూ, పాలసీ దారులకు మెరుగైన సేవలు అందిస్తు ,భారతదేశంలో పెద్ద సంస్థగా జీవిత బీమా సంస్థ ఉందన్నారు. 1956లో మొట్టమొదటిసారి ఐదు కోట్ల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలోకి వచ్చిన ఎల్ఐసి ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్ మెంట్ అధికారులు , ఎఐఎ యూనియన్ నాయకులు కాకర్ల సత్యం, శ్రీనివాసరెడ్డి, పువ్వాడి తిరుపతయ్య, అనూక్, బ్రహ్మారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P No: 97/2019

IN

O.S.No: 126/2017

ముత్తుముల వెంకట రామిరెడ్డి ....D.H.R

వర్సెస్

సయ్యద్ యూసుఫ్ బాబా .... J.D.R

To

J.D.R చిరునామా

సయ్యద్ యూసుఫ్ బాబా

తండ్రి లేట్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్,

వయస్సు 35 సంవత్సరాలు,ముస్లిం,వ్యాపారం,

నివాసం: 5వ వార్డు, చాకలి వీధి, గిద్దలూరు టౌన్,

గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు E.Pలో D.H.R మీ నుండి E.P పరిహారం రాగోరి పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 06-09-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 02-09-2024

ఇట్లు

శ్రీ భూపని వెంకటేశ్వర్లురావు,

D.H.R తరపు న్యాయవాది,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా,

ఆంధ్ర ప్రదేశ్.

సెల్ నెం. 9866008671

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

IA: 305/2021

in

AS: 4/2019

ఉప్పలపాటి వీరాస్వామి (died)etc

..... పిటిషనర్స్ /అప్పిలెంట్స్

V/s

దాసరి వెంకట రాజు(died) etc..... రెస్పాండెంట్స్

To

(R2) దాసరి హరి S/o సత్యనారాయణ

R/o తెనాలి (PO) & (MD)

(R2) దాసరి చలం S/o సత్యనారాయణ

R/o తెనాలి (PO) & (MD)

నోటీసు

పై నెంబరు అప్పీలు దావాలో చనిపోయిన మొదటి రెస్పాండెంట్ కు వారసులుగా/ ప్రతినిధులుగా మిమ్ములను చేర్చమని దాఖలు చేసిన పై నెంబరు పిటీషన్లో మీకునోటీసు నిమిత్తం ది:09-09-2024 తేదీకి వాయిదా అయిఉన్నది. సదరు తేదీన ఉదయం గం.10-30 ని.లకు పర్చూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ : 09-09-2024

స్థలం : పర్చూరు

తేదీ : 31-08-2024

ఇట్లు

మండవ వీరాంజనేయులు

పిటిషనర్స్ తరపు న్యాయవాది.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

Debtor I.P.No.16/2023

బిట్వీన్ :

ఇంటూరి జయ భారతి ..... పిటిషనర్

మరియు

నార్ల అనిత కుమారి మరియు ఇతరులు...రెస్పాండెంట్స్

టు :

3rd Respondent : Paruchuri Jagadeesh S/o Muthyam, R/o Amarthaluru Village & Mandalam, Bapatla District.

4th Respondent : Velivolu Nagajyothi D/o Jaganmohanarao R/o Amarthaluru Village & Mandalam, Bapatla District.

5th Respondent : Krothapalli Sridhar S/o Sambasiva Rao R/o Amarthaluru Village & Mandalam, Bapatla District.

పై నెంబరు పిటిషన్ మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు పై పిటిషన్లో నోటీసులు జారీ చేసిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ పిటిషన్ను ది.23-09-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరుపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా : 23-09-2024

వెలిసేని రాఘవయ్య,

అనంతగిరి నాగవిజయకుమార్,

పిటిషనర్ తరుపు అడ్వకేట్స్,

తెనాలి, గుంటూరు జిల్లా.

NOTICE

మహారాజశ్రీ ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో మార్కాపురం

MVOP NO: 36/2022

Kamma Mahesh ....పిటిషనర్

వర్సెస్

Sathana baskar &2 Others ...రెస్పాండెంట్స్

To

R2) Sri Venkata Kanaka Durga travels, Rep by its proprietor, gullapalli Krishna Kishore,DOOR NO 20-6-77, Chennupati complex Ongole (po) Prakasam District,owner of bus bearing no AP 27UB7111,

పై నెంబర్ గల కేసును పిటిషనర్ నష్టపరిహారం నిమిత్తం దాఖలు చేయగా, మీకు నోటీసు నిమిత్తం కోర్టుద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత శ్రీకోర్టువారు పేపరు ప్రకటనకు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున మీరు తేదీ: 30-09-2024న ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరుగాని లేదా మీ లాయర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ : 30-09-2024

ఇట్లు

వేముల వెంకట పవన్‌కుమార్

అడ్వకేట్,

జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు.

సెల్ నెంబర్ 9885384348

ప్రామిసరీ నోట్లు పోయినవి.

ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం అంబాపురం గ్రామానికి చెందిన భయ్యా నాగేశ్వరరావు తండ్రి కోటయ్య చెందిన ఒక ప్రాంసరీనోటు, మరియు భయ్యా కోటయ్య తండ్రి సుబ్బయ్యలకు చెందిన మూడు ప్రాంసరీ నోట్లు (బాకీ చెల్లించినవి)కవరులో పెట్టుకొని రేగడపల్లి గ్రామం నుండి కొత్తపల్లి సమీపంలో ఉన్న మిరప నర్సరీ వద్ద నారు కొనుగోలు నిమిత్తం 25-08-2024 తేదీన మోటార్ సైకిల్ పై ఇద్దరం వస్తుండగా ప్రాంసరీ నోట్లు పోయినవి. ఇవి దొరికినవారు ఈక్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు

భయ్యా నాగేశ్వరరావు,

తండ్రి కోటయ్య, అంబాపురం గ్రామం,

కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

సెల్ : 9490044025

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 353/2023

తిమ్మారెడ్డి వెంకట సుబ్బారెడ్డి ..వాది

ఎదిరి

కొంగలవీటి రమణారెడ్డి .. ప్రతివాది

ప్రతివాది వివరములు

కొంగలవీటి రమణారెడ్డి తండ్రి గురువారెడ్డి,

హౌస్ నెం : 6-13-105/ఎ, పాండు రంగారెడ్డి

ఇంటి దగ్గర, గిద్దలూరు గ్రామము, గిద్దలూరు

మండలం, ప్రకాశం జిల్లా.

సదరు O.S.No.353/2023 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు దావాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా సమన్లు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు దావాలో నీ పై కోర్టు వారు 10-09-2024వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై తెలిపిన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించె దరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

దాసరి సంగీతరావు,

వాది తరుపు న్యాయవాది,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం : 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No :875/2023

IN

O.S.No : 353/2023

తిమ్మారెడ్డి వెంకట సుబ్బారెడ్డి .. పిటిషనర్ / వాది

ఎదిరి

కొంగలవీటి రమణారెడ్డి .. రెస్పాండెంట్/ ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది వివరములు

కొంగలవీటి రమణారెడ్డి తండ్రి గురువారెడ్డి,

హౌస్ నెం : 6-13-105/ఎ,

పాండు రంగారెడ్డి ఇంటి దగ్గర,

గిద్దలూరు గ్రామము, గిద్దలూరు మండలం,

ప్రకాశం జిల్లా.

సదరు I.A.NO 875/2023 IN O.S.NO.353/2023 పైన కనబర్చిన అడ్రస్‌కు సదరు I.A.లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు కావలనని ఉద్దేశపూర్వకంగా నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.A.లో నీ పై కోర్టు వారు 10-09-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పై తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించె దరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

దాసరి సంగీతరావు,

పిటిషనర్ / వాది తరుపు న్యాయవాది,

గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం : 9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 642/2022

బోగిశెట్టి వెంకటరాముడు ..వాది

వర్సెస్

వేల్పుల ఓబయ్య మరియు వగైరాలు ..ప్రతివాదులు

To

3వ ప్రతివాది చిరునామా

వేల్పుల పెద్దవెంకటేశ్వర్లు తండ్రి గురువయ్య,

వయస్సు 52 సంవత్సరాలు, హిందూ, రైతు,

నివాసం: మొదిన్ పురం, బోగోలు గ్రామం,

అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 18-10-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : 30-08-2024

ఇట్లు

శ్రీ మహబూబ్ బాషా షేక్,

వాది పరం అడ్వకేట్,

ఆళ్లగడ్డ, నంద్యాల జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్

సెల్ నెం : 9177152399

బహిరంగ నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఎ.ఎస్. /2024

ఐ.ఎ. 112/2019

షేక్ జిలానీ బాష .... పిటీషనర్/అప్పిలెంట్

వర్సెస్

1) సయ్యద్ బీబీజాన్

2) షేక్ మస్తాన్‌వలి

3) షేక్ మునాఫ్

4) షేక్ షకీలా

5) షేక్ ఖాశింసాహెబ్

6) షేక్ మస్తాన్‌బీ

7) షేక్ సుభానీ

8) షేక్ బారా షాహిద్ .... రెస్పాండెంట్స్

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామమనకు చెందిన గుర్రాల చిన్న మజ్జు గారి కుమారుడు షేక్ జిలానీ బాషా (అప్పిలెంట్) మీపై అనగా పైన పేర్కొన్న 8 మంది రెస్పాండెంట్లపై అప్పీలు దాఖలు చేసియున్నారు. అందులోని మీరు అనగా షేక్ మస్తాన్‌బి (ఆర్-6), షేక్ సుభానీ (ఆర్-7), షేక్ బారా షాహిద్ (ఆర్-8)లు మీకు గౌరవ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపిననూ మీరు నోటీసులు తీసుకొనకుండా పోస్టల్ వారిని మేనేజ్ చేసుకుంటూ కాలయాపన చేయుచున్నారు. కావున సదరు అప్పిలెంట్ కోర్టు అనుమతి తీసుకుని కోర్టు ద్వారా ఈ యొక్క ప్రకటన చేయుచున్నాము. కావున పై దావాలోని వారు అనగా ఆర్-6, ఆర్-7, ఆర్-8లు తేదీ: 27-09-2024న గౌరవ ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా కోర్టు వారు ఆర్డర్ వేసియున్నారు. అట్లు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు

నూతలపాటి దేవరాజ్

న్యాయవాది, మార్కాపురం.

తహశీల్దారుకు వినతి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

రేషన్ దుకాణాలను సరుకులు తక్కువగా వస్తున్నాయని, పంపిణీ ఇబ్బందిగా ఉంది సమస్యను పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు తహశీల్దారు మంజునాథ రెడ్డికి విన్నవించారు. తహశీల్దారు మంజునాథరెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విఆర్ఎలు మాట్లాడుతూ ప్రస్తుతం రేషన్ సరుకుల పంపిణీ బాధ్యతను తమకు అప్పగించినట్లు తెలిపారు దీంతో స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ పామూరు సివిల్ సప్లయ్ గోడౌన్ డిటితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆర్ఐ శ్రీధర్ బాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగూర్ వలి, ఖాజావలి, విఆర్ఎలు తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి, కోర్టులో

E.A No: 26/2017

IN

E. P No: 89/2015

IN

O.S No: 29/2003

Between:

వేముల లక్ష్మి .... క్లెయిమ్ పిటిషనర్

మరియు

ఈమని అంకమ్మరావు మరియు ముగ్గురు

.... రెస్పాండెంట్లు/ డి.హెచ్.ఆర్ మరియు

జె.డి.ఆర్ ఒకటి మరియు రెండు మరియు,

మరణించిన రెండవ రెస్పాండెంటు యల్.ఆర్

నాలుగవ రెస్పాండెంటు

To

వేముల లక్ష్మి భర్త వెంకటరత్నం

R/o SRO ఆఫీస్ ఎదుట బజార్,

మార్కాపురం టౌన్, మరియు మండలం,

ప్రకాశం జిల్లా, మార్కాపురం (DMC)

(4వ రెస్పాండెంటు)

పై నంబర్ పిటిషన్‌లో పిటిషనర్ E.P షెడ్యూల్ దాఖలా ఆస్తి గురించి 23-12-2016 వ తేది న శ్రీయుత కోర్టు వారిచే జరుపబడిన వేలంను Order 21 Rule 90 రెడ్ విత్ సెక్షన్ 47,మరియు సెక్షన్ 151 CPC ప్రకారం సదరుఆస్తి గవర్నమెంటు అసైన్డ్ భూమి అయినందున పరాధీనం చేయు హక్కును JDRలు కలిగి యుండనందున సదరు వేలమును రద్దు చేయమని కోరుచూ దాఖలు పరిచిన పిటిషనులో 4వ రెస్పాండెంట్ గా చూపబడిన మీకు ఇందును గూర్చి కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న యెడల తేది 30-9-2024 ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

అద్దంకి

02-09-2024

ఇట్లు

పంచాగ్నుల రమేష్,

అడ్వకేట్ అద్దంకి, బాపట్ల జిల్లా.

సెల్ : 99487 88290

ప్రజాశక్తి 3
మంగళవారం 3 సెప్టెంబరు 2024

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

రూ.2 లక్షలు విలువైన డ్రగ్స్ స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు

అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.2 లక్షలు విలువైన 39 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద జరిగింది. టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో సిఐ హజరత్తయ్య విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిఐ తెలిపిన వివరాల మేరకు.. ఏలూరుకు చెందిన షేక్ అజ్గర్ మహమ్మద్ బెంగూళూరు నుంచి గుంటూరు ప్రయాణిస్తున్నాడు. టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తనిఖీలు నిర్వహిస్తుండటాన్ని గుర్తించిన అజ్గర్ టోల్‌ప్లాజా ముందుగా బస్సు దిగి సర్వీస్ రోడ్డులో టంగుటూరు వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పోలీసులు అనుమానించి తనిఖీ చేయగా అతని వద్ద 39 గ్రాముల గంజాయి దొరికింది.

జైలులో పరిచయమైన స్నేహితుడితో కలిసి..


వివరాలు వెల్లడిస్తున్న సిఐ హజరత్తయ్య

అజ్గర్ మహమ్మద్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాలు చేసుకుంటూ ఉన్న సమయంలో మందు, సిగరెట్టు, డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. గతేడాది జూన్‌లో హైదరాబాద్‌లో కెబిహెచ్‌బి పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారు. ఆ సమయంలో ఏలూరు పట్టణానికి చెందిన అమీన్ ఖాన్ ద్వారా గుంటూరులో ఉండే అతని బావమరిది యస్.కె.షాహిద్ పరిచయం అయ్యాడు. నిందితుడు జైలు నుండి బయటకు వచ్చిన తరువాత యస్‌కె.షాహిద్‌తో కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తూ ఉన్నాడు. ఇలా ఇద్దరూ కలిసి ఒక సంవత్సరం నుండి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. అజ్గర్ బెంగుళూరుకు వెళ్లి అక్కడి నుండి డ్రగ్స్ తీసుకొని గుంటూరుకు వచ్చి షాహిద్‌కి ఇస్తుంటాడు. దీనికి గాను షాహిద్ బస్ టికెట్లు, ఖర్చులు పెట్టుకొని రూ.10వేలు నగదు, 2 గ్రాములు గంజాయి ఇచ్చేవాడు. ఇలా ఇప్పటి వరకు అజ్గర్ సుమారు 20 సార్లు ఇలా చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం బెంగుళూరు నుండి 39 గ్రాముల గంజాయి తీసుకొని వెళుతుండగా టంగుటూరు పోలీసులు నిందితుడిని పట్టుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ చూపిన టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావును, సిఐ హజరత్తయ్యను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉప్పుగుండూరులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కె.పి.గుప్తా జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఉప్పుగుండూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎస్ఐ శ్రీకాంత్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులను, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ బాబు, అమరా వేణు, దేసు రవి సుభదాకర్, పులకణం రాజేష్, ఎంపిటిసి మున్నంగి వెంకట్రావు, మాదాసు రాంబాబు, పేరాల చెన్నకేశవులు పాల్గొన్నారు.

నువ్వు పంట పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని మల్లవరప్పాడు, శివపురం గ్రామాలలో కోసి నూర్పిడికి సిద్ధంగా ఉన్న నువ్వుల పంట పొలాలను జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి యస్.శ్రీనివాసరావు, కెవికె శాస్త్రవేత్త రమేష్, ఒంగోలు వ్యవసాయసంచాలకులు బి.రమేష్ బాబు, మండల వ్యవసాయాధికారి స్వర్ణలత పరిశీలింఆరు. మండలంలో వెయ్యి ఎకరాలలో నువ్వు పంట కోసి కుప్పలు వేసి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి జి.స్వర్ణలత రైతులు, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జ్జి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం అభినందనీయం

ఒంగోలు మేయర్ గంగాడ సుజాత

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు


కేకు కట్ చేస్తున్న మేయర్ గంగాడ సుజాత, జనసేన నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని ఒంగోలు నగర మేయర్ గంగాగ సుజాత పేర్కొన్నారు. జనసేన పార్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కాపు కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఒంగోలు మేయర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీని స్థాపించి ఇటీవల జరిగిన ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ఘన విజయం సాధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. రక్తదానం చేసిన వారికి కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ, బేతంశెట్టి హరిబాబు, సోమిశెట్టి సుబ్బారావు గుప్తా, చెరుకూరి ఆదిలక్ష్మి, ఎస్‌కె కరి ముల్లా, డాక్టర్ మొగిలిదేవ ప్రసాద్, ఆరిగ శ్రీనివాసరావు, కోట మహేష్ ఫ్రూట్ జ్యూస్ అందించారు. అనంతరం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును జడాతో కలసి జనసేన పార్టీ రాష్ట్ర క్రియాశీల సభ్యులు, శిక్షణ కమిటీ చైర్మన్ ఈదర హరిబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి కోసి విద్యార్థులకు తినిపించారు. జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ చీకటి వంశీదీప్, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు బటుకు రమేష్ రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. తరువాత పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్యక్ర మంలో పాల్గొన్న నాయకులు రాగి, వేప, గానుగ, ఉసిరి, నేరేడు మొక్కలను నాటారు. 47వ రోజు డొక్కా సీతమ్మ ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న జడ బాల నాగేంద్ర యాదవ్‌ను జనసేన పార్టీ నాయకులు చీకటి వంశీలదీప్, బటుకు రమేష్, జొన్నా వెంకట్ ఘనంగా సత్కరించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మంచి హృదయంతో ఉచిత అన్నదానం చేస్తున్న జడ బాల నాగేంద్ర యాదవ్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్శ కోటయ్య, కోట సుధాకర్ పాల్గొన్నారు.

బిక్కుబిక్కుమంటూ..

(మొదటిపేజీ తరువాయి)

బలోపేతం చేసే పనులు చేపట్టారు. అయినప్పటికీ కరకట్టకు గండి పడే అవకాశం ఉందని, వరద నీరు రేపల్లె పట్టణంలోకి చేరే పరిస్థితి ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే ప్రకటించారు. దీంతో పాటు ఒలేరు పల్లెపాలెం దగ్గర కూడా కరకట్ట బలహీనంగా ఉందని తెలుస్తోంది. చరిత్రలోనే ఇంతవరకు ఇంత అత్యధికంగా వరద నీరు వచ్చిన దాఖలాలు లేవని చెబుతున్నారు. కట్టలను పటిష్టం చేసేందుకు ఇతర ప్రాంతాల నుంచి లారీలు, ట్రాక్టర్లతో కంకర, ఇసుక, మట్టి తెప్పించి కరకట్ట బలోపేతం చేస్తున్నారు. వరద ముప్పుకు రెండు రోజుల ముందు నుంచి జిల్లా అధికారులు లంక గ్రామాల్లో పర్యటించి సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కోరారు. కానీ గ్రామాల ప్రజలెవరూ ఇళ్లు వదిలి వచ్చేందుకు ఇష్టపడలేదు. సోమవారం వరదనీరు గ్రామాలకు చుట్టుము ట్టడంతో ప్రజలు అక్కడి నుంచి బయటకు వచ్చే అవకాశం లేకపోయింది. కొల్లూరు మండలంలోని ముంపు గ్రామాలైన చిలుమూరు లంక, ఈపూరులంక, సుగుణ లంక, పెద్ద లంక, చింతల లంక, పెసరలంక, ఆవులువారిపాలెం, గాజు లలంక, పోతర్లంక, కష్ణా నగరు, తోకలవారిపాలెం, తురక పాలెం, తిప్పలకట్ట, కిష్కింద పాలెం, తడికలపూడి, జువ్వల పాలెం, శ్రీరంగపురం, గుంటూరు గూడెం, కొత్తగూడెం, భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లం క, ఓలేరు, పల్లెపాలెం గ్రామాల్లో సుమారు 20 లంక గ్రామాలకు రోడ్డు మార్గం ద్వారా వెళ్ళే పరిస్థితి లేదు. గ్రామాలు పూర్తిగా జలదిగ్బంధంలో ఉన్నాయి. 40 బోట్లను అధికారులు పంపారు. కానీ అవెక్కడ ఉన్నాయో తెలియ లేదు. లంక గ్రామాల నుంచి వందల మందిని బోట్ల ద్వారా తరలించే వీలు లేకపోయింది. వరద ఉధృతి కారణంగా బోట్లు ప్రమాదంలో చిక్కుకునే అవకాశం ఉండడంతో వృద్ధులు, బాలింతలు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్న వా రిని వైద్యశాలలు, సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. ఈ రాత్రి గడిస్తే చాలు అన్నట్లుగా లంక గ్రా మాల ప్రజల పరిస్థితి ఉంది. అందరూ మిద్దెలపైనే ఉన్నారు. వర్షం కురిస్తే మరింత చిక్కుల్లో పడతారు. కరక ట్టలు కూడా బలహీనపడుతున్న క్రమంలో ఎప్పుడు ఏమి జరుగుతందో అన్న భయానక స్థితిలో లంకగ్రామాల ప్రజ లున్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు, ప్రజలను రక్షించేందు కోసం పోలీస్, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, స్పెషల్ పార్టీలను అధికారులు సిద్ధం చేశారు. ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, సుమారు 400 మంది పోలీస్ సిబ్బందితో కష్ణానది కరకట్ట పరివాహక ప్రాంతాల గస్తీ నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు.

సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

భట్టిప్రోలు : వరదలతో కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో సుమారు 22 లంక గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారని, వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య విమర్శించారు. కృష్ణానదికి విడుదలైన వరద భట్టిప్రోలు మండలం, పెద్దపులివరు, వెల్లటూరు, ఓలేరు గ్రామాల వద్ద బలహీనపడిన కరకట్టలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదకు గ్రామాల్లో చిక్కుకొని విద్యుత్ సౌకర్యం లేక గహాలపై బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న లంక గ్రామాల ప్రజలకు తక్షణం తాగునీరు, భోజన వసతి వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లంక గ్రామాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన బోట్లను సిద్ధం చేయడంలో గానీ, వాటిని సకాలంలో వినియోగించుకోవడంలో కూడా అధికారులు నిర్లక్ష్య వహించి విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లంక గ్రామాలకి ఎలాంటి పడవలు చేరకపోవడం, అక్కడ నివాస గహాలపై ఉన్న వారికి కనీస భోజనం గానీ, తాగునీరు గానీ అందించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎన్నడూ లేని ఈ వరద పరిస్థితి కారణంగా ప్రజలు అతలాకుతలమై గహ ఉపకరణాలు, నిత్యవసర సరుకులను, గహాలను కోల్పోయారని, అలాంటి బాధితులకు ప్రభుత్వం సామాగ్రి కోసం రూ.పది వేలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్షలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు తక్షణమే ఎన్యుమరేషన్ చేపట్టి నష్టపరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.సుధాకర్, పి.మనోజ్, జి.నాగరాజు, బి.సుబ్బారావు పాల్గొన్నారు.


చిరుత దాడి చేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

గేదె దూడను చంపి తిన్న చిరుత

నిర్ధారించిన అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండలంలోని గొట్టిపడియ గ్రామ పంచాయతీ పరిధిలోని అక్క చెరువు తండా ప్రాంతంలో మేతకు వెళ్లిన గేదె దూడనును చిరుత పులి చంపి తిన్నట్లుగా గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు ఆదివారం తెలిపారు. అక్క చెరువు తండాకి చెందిన ఈశ్వరి బాయ్ గేద దూడను శనివారం మేత కోసం గ్రామ సమీపంలోని పొలాల్లోకి తీసుకెళ్లింది. ఆదివారం సాయంత్రం వరకు గేదె దూడ ఇంటికి రాకపోవడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం ఉదయం గేదె దూడను చిరుత పులి తిన్న ప్రాంతానికి సంబంధిత అటవీశాఖ అధికారులు వెళ్లి ప్రాంతాన్ని పరిశీలించారు. గేదె దూడను చిరుత పులి చంపి తిన్నట్లుగా అక్కడ లభించిన ఆధారాలను బట్టి నిర్ధారించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామ సుబ్బారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.నాగరాజు తెలిపారు. గ్రామస్తులు పశువుల మేతకు ఒక్కొక్కరిగా వెళ్లకుండా గుంపులుగా మాత్రమే వెళ్లాలని సూచించారు. మేతకు తీసుకెళ్లిన పశువులను సాయంత్రానికి తప్పనిసరిగా తమ ఇళ్ల వద్దకు తోలుకొచ్చుకోవాలని కోరారు.

మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శ

ప్రజాశక్తి-పెద్దారవీడు


బాధితులను పరామర్శిస్తున్న డిఇఒ సుభద్ర

పెద్దారవీడు మండలం ఎస్.కొత్త గ్రామంలో ఆదివారం నీటికుంటలో ఈతకు వెళ్లి మృతి చెందిన చిన్నారుల మృత దేహాలను సందర్శించి వారి కుటుంబాలను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు చిన్నారులు నీటికుంటలో పడి మృతి చెందటం ఎంతో బాధాకరమని, నా మనసు చలించిందని, ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పేద కుటుంబాలైన ఆ చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జిల్లా ఎడ్యుకేషనల్ అధికారి డి.సుభద్ర మృతి చెందిన చిన్నారులకు మార్కాపురం వైద్యశాలలో నివాళులర్పించారు. వారి స్వగ్రామైన కొత్తపల్లికు చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు ఆమె సూచనలు చేశారు. డిఇఒ వెంట డిప్యూటీ డిఇఒ ఎ.చంద్రమౌళి, పెద్దారవీడు ఎంఇఒ-1 శ్రీనివాసులు, ఎంఇఒ-2 సుబ్రహ్మణ్యశాస్త్రి, తర్లుపాడు ఎంఇఒ-1 డి.సుజాత. ఎంఇఓ-2 ఎ.సుబ్బారావు, ఒంగోలు ఎంఇఒ కిషోర్, మార్కాపురం ఎంఇఒ రాందాస్ నాయక్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహాలకు అనుమతి తీసుకోవాలి

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ శ్రీకాంత్ బాబు తెలిపారు. అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనుమతి పొందిన విగ్రహాల వద్ద ఐదుగురితో కమిటీగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతిరోజూ ముగ్గురు విగ్రహాల వద్ద రాత్రి పూట కాపలా ఉండాలన్నారు. విగ్రహాల వద్ద నిమజ్జనాల సందర్భంలో ఎటువంటి రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు పెట్టరాదని హెచ్చరించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఇసుక బస్తాలతో వరద ఉధృతికి అడ్డుకట్ట

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నడు లేని విధంగా కృష్ణానదికి భారీ వరద సంభవించి కరకట్ట సైతం ఎక్కడికక్కడ నీరు పొర్లుతుంది. మండలంలోని వెల్లటూరు, పల్లెపాలెం వద్ద ఉన్న కోట కాలువ వంతెన ద్వారా వరద నీరు లీకవుతుండటంతో హుటా హుటిన టిడిపి గ్రామ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు గ్రామస్తులను సమయత్తం చేసి ఇసుక నింపిన బస్తాలను అడ్డువేసి వరద ప్రమాదం నుండి తప్పించారు. కొల్లూరు మండలం కోటిపల్లి గ్రామం వద్ద కరకట్ట పూర్తిగా బలహీనపడి దెబ్బతినే పరిస్థితి ఉండటంతో గ్రామస్తులు అధికారుల అండతో ఇసుక బస్తాల నింపి పరిస్థితిని చక్కబెట్టారు. పెద్దపల్లి గ్రామం వద్ద సుమారు అర కిలోమీటర్ వరకు అప్పట్లో కరకట్ట అభివృద్ధి కొరకు కట్టను విస్తరింపజేయటంతో ఆ ప్రాంతం లోతట్టుగా మారి వరద ప్రవహించే పరిస్థితి ఎదురైంది. దీంతో ఆయా ప్రాంత ప్రజలు ఇరిగేషన్ అధికారుల ద్వారా లారీలు, ట్రాక్టర్లతో మట్టిని తెప్పించి బస్తాలకు నింపి వరద నీరు కరకట్టపైకి రాకుండా అడ్డుకోగలిగారు. ఓలేరు గ్రామం పల్లెపాలెం వద్ద 2009లో వరద కారణంగా కరకట్టకు గండిపడిన ప్రాంతం పల్లంగా ఉండటంతో అక్కడ ఇసుక నింపిన బస్తాలను అడ్డువేసి అదుపులోకి తీసుకొచ్చారు. రేపల్లె మండలం రావి అనంతవరం గ్రామం వద్ద కరకట్ట పొగిలిపోయి గ్రామంలోకి నీరు ప్రవేశిస్తున్నడతో అధికారులు అప్రమత్తమై బయట నుండి మట్టిని తరలించి ప్రవాహాన్ని అడ్డుకున్నారు. అదే ప్రాంతంలో కరకట్ట క్రిందగా ఊట నీరు గ్రామంలోకి ప్రవేశిస్తుండటంతో దానికి తగిన



ఊట కాలువ వద్ద ఇసుక బస్తాలు నింపుతున్న గ్రామస్తులు

ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో గండి పడుతుందేమోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇదే జరిగితే రేపల్లె తదితర గ్రామాలకు తీవ్ర ముప్పు వాటిల్లనుంది. ఓలేరు పల్లెపాలెం వద్ద కరకట్టపై వేసిన తారు రోడ్డుకు బరాబరీగా వరద నీరు చేరి ఉంది. మరో అరడుగు నీరు పెరిగితే ఈ ప్రాంతంలో కరకట్టపైగా వరద నీరు ప్రవహించే ప్రమాదం కనిపిస్తుంది.

పట్టుమని 100 మంది కూడా లేని శిబిరాలు

వరద బాధితుల కోసం మండలంలోని వెల్లటూరు జెడ్పి ఉన్నత పాఠశాల, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, టీఎం రావు ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన శిబిరాల్లో పట్టుమని 100 మంది కూడా బాధితులు లేకపోవటం విస్మయాన్ని కలిగిస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆదివారం గ్రామాల్లో పర్యటిస్తూ లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవగాహన కల్పించారు. తరలింపుకు అవసరమైన బస్సులు, లారీలు, ట్రాక్టర్లను సిద్ధం చేసినప్పటికీ ప్రజలు తరలి రావడానికి నిర్లక్ష్యం వహించడంతో నేడు వరద నీటిలో చిక్కుకొక తప్పలేదు. వారికోసం ఏర్పాటు చేసిన శిబిరాల్లో ఒక్కో సిబిరంలో 50 మందికి మించి బాధితులు లేకపోవడం అధికారులను ఆందోళనకు గురిచేస్తుంది. గ్రామాల్లో పూర్తిగా వరద నీరు ముంచెత్తడంతో బాధితులు గృహాలపై కూర్చుని సహాయం కోసం ఎదరు చూస్తున్నారు. లంక గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం, ఇళ్ల చుట్టూ నీరు చేరటంతో ఎటూ దిగటానికి అవకాశం లేదు. పైన కూర్చోవడానికి రాత్రి వేళల్లో దోమలతో, నీటిలో నుండి గ్రహాలపైకి వచ్చే పాములు, జర్రులతో రాత్రి ఏ విధంగా గడిచి పోతుందో అర్థం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. బాధితులకు త్రాగునీరు, భోజన వసతి కల్పించి ఆదుకోవడంలో విఫలమైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. వెల్లటూరులో ఏర్పాటు చేసిన 8 పడవలు లంక గ్రామాల్లోకి వెళ్లి ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో అధికారులకు తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపై అధికారుల పర్యవేక్షణలోపంగా బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలకు ఆహార పదార్థాలు, త్రాగునీరు అందలేదంటే అధికారుల వ్యవహార శైలిని తప్పు పడుతున్నారు. లంక గ్రామాల్లోని ప్రజలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతున్న జిల్లా అధికారుల మాటలకు బాధిత ప్రజలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి ఉన్నతాధికారులు పడవల ద్వారా లంక గ్రామాలకు వచ్చి చూస్తే పరిస్థితి అర్థమవుతుందని వ్యాఖ్యానిస్తున్నారు.



పశువైద్యశాల పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంఎల్ఎ వర్మ

పశువైద్యశాల భవనం పరిశీలన

ప్రజాశక్తి - కర్లపాలెం

గ్రామంలో శిథిలావస్థలో వున్న పశువైద్యశాల భవనంను మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సోమవారం పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పశువైద్యశాల భవనం పెచ్చులు ఊడి పడుతున్నాయని వైద్యశాల సిబ్బంది మంత్రి దృష్టికి తెచ్చారు. శిథిలావస్థకు చేరిన భవనం స్థానంలో నూతన భవనం నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సలగల రాజశేఖర్, మాజీ శాసన సభ్యులు చీరాల గోవర్ధనరెడ్డి, ఏపూరి భూపతిరావు, పిట్ల వసంతరెడ్డి, గంపుల కన్నయ్య, బెజ్జం వెంకటేశ్వర్లు, బొద్దుకురి విజయ, షేక్ బాజి, పఠాన్ అహ్మద్ బాష, మాడా శ్రీనివాసరావు, సయ్యద్ రఫి, పులుగు అగ్గి రాముడు, చిన్నా, కరిముల్లా, రాజేష్, బాలశంకరరెడ్డి, రహంతున్నిసా పాల్గొన్నారు.



నీట మునిగిన పొలాల పరిశీలిస్తున్న ఎఒ

నీట మునిగిన పొలాల పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భారీ వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలాలను ఎఒ గొల్లపోతు మీరయ్య సోమవారం పరిశీలించారు. మండలంలోని పెద్దపులివర్రు, అద్దేపల్లి గ్రామాల్లో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఆ పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. వర్షపు నీటిని వీలైనంత త్వంగా బయటకు మళ్ళించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. 7 నుండి 30 రోజుల్లోపు నారు, నాటు వేసిన ఐదు రోజుల్లోపు నీటిని బయటికి తరలించకపోతే నారు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. నీటిని బయటికి తరలించిన అనంతరం ఎకరాకు 30కిలోల యూరియ, 15కిలోల పొటాష్ వెదచల్లి పంట కాపాడుకోవాలని చెప్పారు. కార్బన్డెజమ్ మాన్కో జెబ్ పికారి చేస్తే పైరు ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు ఉన్నారు.

నీట మునిగిన పొలాల రక్షణకు చర్యలు : ఎఒ



పరిశీలిస్తున్న మాజీ జడ్పిటిసి మేక వెంకట శివరామకృష్ణ

ప్రజాశక్తి - నగరం

మండలంలోని మంత్రిపాలెం, అల్లపర్రు, కట్టవ, నాగళ్లవారిపాలెం గ్రామాల్లో భారీ వర్షాల కారణంగా నీట మునిగిన పంట పొలాలను ఎఒ వి రమేష్ బాబు పరిశీలించారు. పొలాల్లో నిలిచిన నీరు బయటకు వెళ్ళే విధంగా చూడాలని చెప్పారు. పిలకల దశలో సాధార రకాలు 5 రోజులు వరకు నీట మునిగిన బతికే అవకాశం ఉందని తెలిపారు. పిలకల దశలో వరి పంట మునిగతే నీరు బయటకు పోయిన తరువాత 20కిలోల యూరియా, 20కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలని తెలిపారు. మంత్రిపాలెం సర్పంచ్ ఎం ప్రమీల, మాజీ జెడ్పిటిసి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకట శివరామకృష్ణ, మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ వై శివాజీ, వ్యవసాయ విస్తరణ అధికారి కె నాగ శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకురాలు ఎం ప్రియంకా, విఆర్ఎ చిట్టిబాబు, రైతులు పాల్గొన్నారు.

చీరాల : అధిక వర్షాలకు దెబ్బతిన్న కోతకు వచ్చిన మినుము పొలాలను శాస్త్రవేత్తలు మండలంలోని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం, వాడరేవు, వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామాలను ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మురళి, ఆర్ బాల మురళీధర్ నాయక్, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. తడిసిన కాయలు మొలకెత్త కుండా ఉండటానికు ఉప్ప ద్రావణం 0.5శాతం, ఫెర్రస్ఫేట్ 5 గ్రాములు, 20 గ్రాముల యూరియా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని అన్నారు. కాయలు కుళ్ళి పోకుండ ఉండటానికు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి పొలం ఆరిన తరువాత 19-19-19 ఎరువును 1కేజీ లేదా పొటాషియం నైట్రేట్ 1కేజీ ఆకు మచ్చ తెగులు నివారణకు గాను కాంటాఫ్ 1ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు. అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ నుండి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి కృష్ణవేణి మాట్లాడుతూ వేరుశనగ పంట వారం రోజుల్లో కోతకు వచ్చేవి పీకేసి మెరక పోలాలో ఆరబెట్టి కాయలు మొలకెత్త కుండా ఉప్పుద్రావణం పిచికారి చేయాలని తెలిపారు. డాక్టర్ పి మధువాణి ఉప్పు నీటి పరిశోధన స్థానం నుండి హాజరైయ్యారు. వారి వెంట ఎడిఎ ఎఫ్ఎసి భాస్కరరావు, ఎఒ ఐ సుమతి, వివిధ గ్రామాల విఎఎలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌతవరపు జనార్ధన్, జంగిలి రామారావు, తెలప్రోలు నాగేశ్వరావు, బుర్లా వెంకటేష్, గుమ్మ వెంకటేష్, పిక్కి నారాయణ, డేటా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పొలాలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం



పౌష్టికాహార ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి - చీరాల

చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అంగనవాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం అందిస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎసిడిపిఓ ఎం సుచరిత్ర అన్నారు. పౌష్టికాహర మాసోత్సవంలో భాగంగా వేటపాలెం ప్రాజెక్ట్ పరిధిలోని బి సెక్టార్‌లోని ప్రకాష్ నగర్ అంగన్‌వాడీ సెంటర్లో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. గర్భవతులు, బలింతలు, కిషోరి బాలికలు, ప్రెస్కూల్ పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఆకుకూరలు, సిట్రస్ ఫ్రూట్స్ ఆహరంలో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కుముధ్వతి, రేవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : గర్భిణి స్త్రీలు రక్తహీనత లేకుండా పోషకాహారం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యం బాగుంటుందని సిడిపిఓ డి సుధ తెలిపారు. మండలంలోని వెల్లలచెరువులోని ఎస్‌టి అంగన్‌వాడి కేంద్రంలో రాష్ట్రీయం పోషణ్ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలిపారు. అంతేగాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బిడ్డకు రెండేళ్లు నిండే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సుష్మారాణి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్న సిడిపిఓ



ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న విఆర్ఒ చింపారావు

హాస్పిటల్‌కు వెళ్లి పెన్షన్ పంపిణీ

ప్రజాశక్తి -పంగులూరు

పింఛన్ దారులందరికీ సకాలంలో పింఛన్ అందజేయాలనే లక్ష్యంతో నరసరావుపేటలోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పేషెంట్‌కు పంగులూరు విఆర్‌ఓ చింపారావు వెళ్లి పింఛన్ అందజేశారు. గ్రామానికి చెందిన కాల్వ లక్ష్మీ భాయ్ గత వారం రోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో ఇబ్బంది పడుతూ నరసరావుపేటలోని విశ్వేశ్వర అండ్ గోపాలకృష్ణ నర్సింగ్ హెూంలో చికిత్స పొందుతుంది. గ్రామంలో అందరికీ పింఛన్లు అందజేసిన విఆర్ఒ చింపారావు, లక్ష్మీబాయి ఒక్కతే మిగలటంతో ఆమె ఉంటున్న హాస్పటల్ అడ్రస్ తెలుసుకుని వెళ్లి పింఛను అందజేశారు. పల్నాడు జిల్లాకు వెళ్లి పేషెంట్‌ను గుర్తించి పింఛన్ అందజేసిన విఆర్ఒ చింపారావుకు లక్ష్మీబాయి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



బాధితులకు సహాయం చేస్తున్న గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు

బాధితులకు గ్రేస్ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - అమృతాలూరు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గ్రేస్ ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం నాయకులు కైతపల్లి శాలెంరాజు, మాజీ ఎంపీపీ గొట్టిపాటి పూర్ణ గంగాధర్ ఆర్థిక సహాయంతో అమృతలూరు ఉత్తర దళితవాడ కాలనీలో వరద నీటిలో చిక్కుకున్న నిర్వాసితులకు నిత్యావసర సరుకులు, కొంత ఆర్థిక సహాయం టిడిపి మండల అధ్యక్షులు గొట్టిపాటి గంగాధర్ చేతుల మీద అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పల్లంపాటి బాలాజీ, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రేస్ ఫౌండేషన్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

40 వేల మందికి ఆహారం సిద్ధం

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్



ఆహార పొట్లాలు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వాహనాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బాపట్ల జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. బొమ్మనవాని పాలెం, కొల్లూరు, పెద్ద లంక, అన్నవరపు లంక, ఈపురులంకతో పాటు ఇతర ముంపు గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న మంత్రి గొట్టిపాటి సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. పునరావాస కేంద్రాల్లో ప్రజలు ఎవరూ కూడా ఆకలితో ఉండకూడదన్నారు. వారి కోసం ఆహార పొట్లాలను స్వయంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిద్ధం చేయించారు. బాపట్ల, పొన్నూరు, రేపల్లే, విజయవాడలోని వివిధ వరద ప్రభావిత ప్రాంతాలకు ఆహార పొట్లాలను సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుమారు 40 వేల మందికి సరిపడా ఆహార పొట్లాలను సిద్ధం చేసినట్లు చెప్పారు.

500 మంది విద్యుత్ సిబ్బంది నియామకం

వరద ముంపు గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖపై కూడా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరుస సమీక్షలు చేపట్టారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని మూడు డిస్కంల సీఎండీలకు నిరంతర పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న సీపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సమస్యలను చక్కదిద్దేందుకు ఈపీడీసీఎల్ నుంచి 300 మంది, ఎస్పీడీసీఎల్ 200 మంది పైగా టెక్నీషియన్లను రప్పించినట్లు మంత్రి తెలిపారు. వరద ప్రవాహం తగ్గిన వెంటనే సిబ్బందిని 200 టీములుగా రంగంలోకి దింపేలా ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయవచ్చని పేర్కొన్నారు.

క్షణక్షణం..భయం భయం..

- ప్రమాదభరితంగా రేపల్లె పెనుమూడి కరకట్ట..
- పొంచి ఉన్న వరద ముప్పు

ప్రజాశక్తి-రేపల్లె

కృష్ణా నదికి వరద నీరు పోటెత్తడంతో తీరప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కృష్ణానదికి ఎగువ ప్రాంతం నుంచి ప్రకాశం బ్యారేజీకి వరద నీరు 11.5 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల కావడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ఉంది. కష్ణానది తీర ప్రాంతంలో ఉన్న పలు లంక గ్రామాలు ఇప్పటికే నీటమునిగాయి. జిల్లా అధికార యంత్రాంగం అంత అప్రమత్తమై వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. మరో పక్క రెవెన్యూ, పోలీస్, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ఎప్పటికప్పుడు వరదపై సమీక్ష చేస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సోమవారం కష్ణానదికి చేరుకున్న వరద ప్రవాహంతో కరకట్టపైకి వరద నీరు రావడంతో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు టిడిపి నాయకులు శివప్రసాద్, పార్టీ నాయకులు



ఫోన్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కరకట్ట వెంబడి రక్షణ చర్యలను చేపట్టారు. ఎక్కడైతే కట్టలు వీక్‌గా ఉన్నాయో అక్కడికి ఇసుక గోతాలు, మట్టి ఇతర సామాగ్రిని తరలించి కట్టలను పటిష్ట పరచే చర్యలను చేపట్టారు. రావి అనంతవరం.. ఓలేరు గ్రామాల మధ్య కట్ట కుంగిపోవడంతో వరద నీరు కట్ట పైకి చేరి ప్రమాద భరితంగా మారింది. గత ప్రభుత్వం అభివద్ధి చేయకపోవడంతో రావి అనంతవరం పల్లెపాలెం కరకట్ట తెగి ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని రేపల్లె పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఊళ్ళకు ఊర్లు గ్రామాలకు గ్రామాలు పంట పొలాలు రొయ్యలు చెరువులు మునిగిపోయి కోటాది రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికే వరి సాగు వేసిన పొలాలలో అత్యధికంగా నీరు చేరి వరి పైరు కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతన్నలు తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. గత ప్రభుత్వం కరకట్టను అభివద్ధి చేస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇచ్చిందే గానీ నెరవేర్చలేదని రేపల్లె రూరల్ మండలం ప్రజలు విమర్శిస్తున్నారు. వరద ఉధతంగా వస్తే కరకట్ట తెగిపోయి గ్రామాలకు గ్రామాలు ఊళ్ళకు ఊర్లు మునిగిపోయే పరిస్థితి నెలకొంది. ప్రకాశం బ్యారేజీ నుండి వరద నీరు ఉధతంగా చేరడంతో కృష్ణానది నిండుకుండలా కనిపిస్తోంది. దీంతో భారీ స్థాయిలో వరదనీరు చేరుతుంటే ఎక్కడ కరకట్టుకు గండి పడుతుందోనని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే రావి అనంతవరం పల్లిపాలెం వద్ద గండి పడే సూచనలు ఉన్నాయని రేపల్లె పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు జారీ చేశారు. కరకట్ట వద్ద అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై ఇసుక గోతాలతో కరకట్టను బలోపేతం చేసే చర్యల్లో నిమగ్నమై అధికార యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

ప్రాణహాని జరగకుండా పటిష్ట చర్యలు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



వరద పరిస్థితిపై కలెక్టర్‌తో చర్చిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-కొల్లూరు, బాపట్ల జిల్లా

ఎలాంటి ప్రాణహాని జరగడానికి వీలులేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. వరద ముంపు గ్రామాల పరిశీలనలో భాగంగా కొల్లూరు మండలంలోని కొల్లూరు లాకుల వద్దకు మంత్రి సోమవారం చేరుకున్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ కొల్లూరు లాకుల వద్దకు చేరుకుని వరద పరిస్థితిని పరిశీలించారు. కష్ణానది వరద ఉధతి పెరుగుతుండడంతో ఎన్ని గ్రామాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయనే అంశాలపై అధికారులతో చర్చించారు. జల వనరుల శాఖ, డ్రైనేజీ ఇంజినీర్ల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కష్ణా నదీ పరివాహక ప్రాంతాలకు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించారు. వరద నీరు పెరుగుతుండంతో ముందుగా జిల్లా కలెక్టర్, ఎస్పీలు డ్రోన్ ఎగురవేసి వరద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. తదుపరి లాకుల వద్ద నుంచి నిత్యావసర వస్తువులు తరలిస్తున్న బోట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

వరద ముంపు గ్రామాల వద్దనే జిల్లా యంత్రాంగం ఉండి సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి రవికుమార్ చెప్పారు. ఎలాంటి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమవారం ఉదయం 11 గంటల సమయానికి 11.50 లక్షల క్యూసెక్కుల నీరు బ్యారేజి నుంచి దిగువకు వస్తున్నందున 20 ఆవాస ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. ఎలాంటి ప్రమాదం కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు పూర్తిగా నీట మునగడంతో విద్యుత్ నిలిచిపోయిందన్నారు. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల ప్రజల కోసం జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు. 2009వ సంవత్సరంలో 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలతో అపార నష్టం వాటిల్లిందన్నారు. ప్రస్తుతం అంతకంటే అధికంగా వరద నీరు వస్తుందన్నారు. కరకట్టలు బలోపేతం లేక ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ఐదేళ్లుగా వాగులు నిర్లక్ష్యానికి గురవడంతో పూడికతీత లేక పొలాల్లోకి వరద నీరు చేరుతుందన్నారు. వేలాది ఎకరాలలోకి వరద నీరు చేరి ప్రతి ఏటా రైతులు నష్టపోతున్నారని చెప్పారు. వరద తగ్గిన అనంతరం పంటల నష్టం అంచనాలపై సర్వే నిర్వహిస్తామని చెప్పారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

5 వేల మంది పునరావాస కేంద్రాలకు తరలింపు

ముంపు గ్రామాలలోని బాధితులను కంటికి రెప్పలా చూసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. 15 గ్రామాలలోని 20 ఆవాస ప్రాంతాలలో 7,134 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. వద్ధులు, గర్భిణులు, చిన్నారులు, బాలింతలు ఐదువేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గ్రామాలు జలదిగ్బంధంలో ఉండడంతో 12,943 మంది లంక గ్రామాలలోనే సురక్షితంగా ఉన్నారన్నారు. అరవింద వారధి వద్ద కష్ణా నది కట్ట తెగిపోవడంతో వరద నీరు గ్రామాలను చుట్టు ముట్టాయన్నారు. జనరేటర్ల ద్వారా ఫ్లైడ్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. 40 బోట్లు సహాయక చర్యల కోసం నడుపుతున్నామన్నారు. వెజ్ బిర్యానీ, శుద్ధ జలాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారం. జలదిగ్బంధంలో ఉన్న గ్రామాల నుంచి ప్రజలెవరూ బయటకు రాకూడదని ఆదేశించామన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయన్నారు. 10 లంక గ్రామాలలోని గహాలలోకి నీరు వచ్చేశాయన్నారు. దోనేపూడి వద్ద కరకట్ట బలహీనంగా ఉండటంతో బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రతి నివాస ప్రాంతంలో 25 మంది అధికారులు, పోలీసులు అక్కడే ఉండి గ్రామం వెలుపలకి రాకుండా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

జలదిగ్బంధంలో ఉన్న గ్రామస్తులకు భోజనం, అల్పాహారం, శుద్ధ జలం అందిస్తున్నామని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణ ప్రసాద్ తెలిపారు. అన్ని సహాయక చర్యలు యంత్రాంగం తీసుకుంటుందన్నారు. వరద నీటిలో చిక్కుకున్న గ్రామాలలోని వారికి అన్ని సౌకర్యాలు అందుతున్నాయని వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు తెలిపారు. నిత్యవసర సరుకులు అందిస్తున్నామని, సంరక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. లంక గ్రామాలలోకి ఎవరూ వెళ్లకుండా పోలీస్ లు పహారా కాస్తున్నారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అధైర్యపడొద్దు..

- లంక గ్రామాలకు వాహన రాకపోకలకు అనుమతి లేదు..
- ఎస్పీ తుషార్ డూడి



సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలు అధైర్య పడవద్దని, సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. కష్ణానది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అరవింద వారధి సమీపంలో కష్ణానది కట్టకు గండిపడటంతో కొల్లూరు, భట్టిప్రోలు మండలాలలోని గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. ఆదివారం నుంచి ఎస్పీ కొల్లూరులోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. సోమవారం పెనుమూడి వారధి, ధోనేపూడి గ్రామం, చుట్టుపక్కల లోతట్టు ప్రాంతాలలోని పరిస్థితులను పరిశీలించారు. కొల్లూరు లాకులు ప్రాంతం వద్ద ఉండి డ్రోన్ సహాయంతో అనుక్షణం పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ప్రజలను త్వరితగతిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, ముంపు ప్రాంతాల్లోనే బాధితులకు ఆహారం, మంచినీరు అందించాలని పోలీస్ సిబ్బందిని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బందాలను ఆదేశించారు. కొల్లూరు మండలంలోని ముంపు గ్రామాలైన చిలుమూరు లంక, ఈపూరు లంక, సుగుణ లంక, పెద్దలంక, చింతల లంక, పెసరలంక, ఆవులు వారి పాలెం, గాజుల లంక, పోతర్లంక, కష్ణా నగరు, తోకలవారిపాలెం, తురకపాలెం, తిప్పలకట్ట, కిష్కిందపాలెం, తడికలపూడి, జువ్వలపాలెం, శ్రీరంగపురం, గుంటూరు గూడెం, కొత్తగూడెం ప్రాంతాలలో, భట్టిప్రోలు మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక, ఓలేరు, పల్లెపాలెం గ్రామాల్లో పోలీస్ సిబ్బంది, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్ సిబ్బంది విస్తృతంగా సేవలు అందిస్తున్నారు. ఎస్పీ మాట్లాడుతూ వరద ముంపునకు గురైన కొల్లూరు, భట్టిప్రోలు మండలంలోని సుమారు 20 లంక గ్రామాలకు రోడ్డు మార్గాలు పూర్తిగా జలమయమయ్యాయన్నారు. నిన్న మధ్యాహ్నం నుండి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి సుమారు ఆరు వేల మందిని సహాయ పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. కొంత మంది ప్రజలు గ్రామాలను విడిచి రావడానికి ఇష్టపడలేదని వారికోసం ప్రతి గ్రామంలో ఇద్దరు పోలీసు అధికారులను ఉంచడం జరిగిందన్నారు. వారికి కమ్యూనికేషన్ సెట్స్‌ను అందించి వాటి ద్వారా ఆ గ్రామాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామంలో అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ ఉన్నారని, వారితోపాటు స్పెషల్ పార్టీ బృందం అక్కడ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారన్నారు. ప్రజలను రక్షించేందుకు ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, స్పెషల్ పార్టీ లతో సిద్ధంగా ఉన్నామన్నారు. ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సిఐలు, 20 మంది ఎస్ఐలు, సుమారు 400 మంది పోలీస్ సిబ్బందితో కష్ణానది కరకట్ట పరివాహక ప్రాంతాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. లంక గ్రామాలకు వాహన రాకపోకలకు అనుమతించడం లేదన్నారు. బాధితులకు అవసరమైన ఆహారం, మంచినీరు తరలిస్తున్నామన్నారు. ముంపునకు గురైన ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పడవల సహాయంతో పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరూ అధైర్యపడవద్దన్నారు. ప్రజలను రక్షించి సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేందుకు రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా ఉన్నాయన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి



చెరుకుపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతిలో డాక్టర్ ఈవూరి గణేష్



చుండూరులో వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిపి మత్తి దివాకర రత్న ప్రసాద్, సర్పంచులు కామినేని కోటేశ్వరరావు, ఏమినేని సుబ్బారావు, కాటూరి కృష్ణయ్య, కర్ర ప్రతాప్, సుబ్బయ్య పాల్గొన్నారు.

చుండూరు : మండలంలోని పెనుగుదురుడు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ 15వ వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి ఇంచార్జి వరికూట అశోక్ బాబు మాట్లాడారు. వైఎస్ఆర్ సేవలను గుర్తు చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.



డాక్టర్ వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంపిపి శ్రీకృష్ణయ్య

నగరం : డాక్టర్ వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య పూల మాల వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ చేసిన విశేష సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రైతులకు ఇచ్చిన ప్రోత్సాహాలు, విద్య, వైద్య రంగాల్లో చేసిన సంస్కరణలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంకొల్లు రామకృష్ణ, నిజాంపట్నం కోటేశ్వరావు, జాఫర్, వెంకటేశ్వరావు, అచ్యుత వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) పాల్గొన్నారు.

చీరాల : పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు డాక్టర్ వైఎస్ఆర్ అని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక గడియారం సెంటర్లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలు మెచ్చిన నాయకుడిగా సంక్షేమ పథకాలను పేదలకు అందించారని అన్నారు. తండ్రి ఆశయాలతో రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసిపి స్థాపించి పేదలకు అండగా పరిపాలన చేశారని అన్నారు. అనంతరం స్థానిక ఏరియా వైద్యశాల్లో పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనీల్, గుంటూరు ప్రభాకరరావు, కంపా అరుణ్, వైసిపి నాయకులు వాసిమల్ల వాసు, ప్రసాదరెడ్డి, కబీర్, రమణారెడ్డి, బి ట్రా శ్రీనివాసరావు, బండారు జ్వాలా పాల్గొన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు కోంద్రు బాబ్జి ఆధ్వర్యంలో కారంచేడు గేట్ సెంటర్లో సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గోలి గంగాధర్, పులిపాటి భూషణం, బట్టు పోతురాజు, తలకాయల సుధీర్ కుమార్, వాసిమళ్ళ రత్నం, దిగుమర్తి అబ్రహం, చారి, కృపారావు, దీపక్, ప్రదీప్, జెఎంజె యూత్ పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక బొమ్మల సెంటర్లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అక్కడే ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, రంగా విగ్రహాలకు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మండలంలోని పర్చూరు, నాగులపాలెం, ఉప్పుటూరు, బోడవాడ, చెరుకూరు, కొత్తపాలెం, నూతలపాడు తదితర గ్రామాల్లో డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ పేదల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను కొనియాడారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కఠారి అప్పారావు, గాజుల రమేష్, కోటా శ్రీనివాసరావు, పేరం సుబ్బారావు, పాలేరు వీరయ్య, వై తిరుమలేశ్వరరావు, కె ఇస్సాకు, గేరా స్వరాజ్ కుమార్, తులసి నాగమణి, మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, ఎం కుమారస్వామి, ఎం శాంతారావు, కె ప్రభుదాసు పాల్గొన్నారు.



చీరాలలో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు



పర్చూరులో వైఎస్సార్‌కు నివాళి అర్పిస్తున్న నాయకులు

సహాయక చర్యల్లో పాల్గొనాలి: వరికూటి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా నది వరద పరిస్థితిని ఓలేరు, పల్లెపాలెం వద్ద వైసీపీ ఇన్‌ఛార్జి వరికూట అశోక్ బాబు పరిశీలించారు. పునారవాస కేంద్రాల వద్ద పార్టీలకతీతంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొనాలని కోరారు. వరద ప్రభావిత లంక గ్రామాల్లో నాయకులతో కలసి పునరావాస కేంద్రాలను సందర్శించి బాధితుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం బాధ్యత కుటుంబాలకు తక్షణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. వరద బాధితులకు వైసిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి పెరిగిందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద సోమవారం 11లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొల్లూరు, భట్టిప్రోలు పరిధిలోని లంక గ్రామాలు నీట మునిగిన పరిస్థితి నెలకొందన్నారు. వరద బాధితులను పునారవాస కేంద్రాలకు తరలించి కావలసిన కనీస నిత్యావసర సరుకులు, ఆహారం, త్రాగునీరు అందించాలని కోరారు. ఆయన వెంట రేపల్లె మాజీ శాసన సభ్యులు దేవినేని మల్లికార్జునరావు, ఎంపిపి డివి లలిత కుమారి, సర్పంచ్ మేరుగ రంగారావు, ఎంపిటిసి, నాయకులు బాలాజీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



పల్లిపాలెం వద్ద వరద పరిస్థితి సమీక్షిస్తున్న అశోక్ బాబు



విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండలంలోని ముప్పవరంలో సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక బిసి బాలికల వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల ఉపాధ్యక్షులు సుందరశెట్టి ఫణీంద్ర, జనసేన నాయకులు సింగరాజు రాంబాబు మాట్లాడుతూ, సమాజంలో మార్పు కోసం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తారంగా తీసుకెళ్లారని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు ఇంటూరి పూర్ణయ్య, మక్కెన శ్రీనివాసరావు, రాయపూడి స్వామి, రాజేష్ ,నాయుడు, నరేంద్ర, వెంకట్రావు, హనుమాన్, కోటి ,ప్రసాద్ ,అశోక్, జనసేన కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతునన ఎపిఎం కోటేశ్వరరావు

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధికి దూరంగా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకోవాలని డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం సిహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1097పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 'మీకు తెలుసా' ఐఈసి నాలుగో వారం అవగాహనలో భాగంగా స్థానిక డిఆర్డిఎ వెలుగు కార్యాలయంలో విఒలు, యానిమేటర్లకు అవగాహన ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేసే విఒలు, యానిమేటర్లు పొదుపు గ్రూపుల మహిళా సభ్యులకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నిర్మూలను కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ వెలుగు సిసి జి సురేష్, వై యేసయ్య, ఎంసీసీసీ అద్దంకి అవుట్ రిచ్ వర్కర్లు కరుణా, శ్రావణి, పిఈలు మల్లేశ్వరి, శివ పార్వతి, పార్వతి పాల్గొన్నారు.



మద్యం స్వాదీనం చేసుకున్న పోలీసులు

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - కారంచేడు

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న సుబ్బారావు అనే వ్యక్తిని పోలీసులు ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 13 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట్రావు తెలిపారు. సుబ్బారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



కరకట్టలు పటిష్టం చేయిస్తున్న కమతం సాంబశివరావు

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న కరకట్టలు

ప్రజాశక్తి - రేపల్లె

కృష్ణా నదిలో ఎగువ నుంచి వరద వస్తుండటంతో పెరుముడి వారధి వద్ద కృష్ణ నది ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే రేపల్లె పరిసర ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పెనుమూడి వారధి వద్ద కృష్ణా నది ఉగ్రరూపం దాల్చడంతో పలు ప్రాంతాల్లో కరకట్టలు ధ్వంసం అయ్యాయి. ఈపాటికే రేపల్లె పరిసర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి జాగ్రత్తగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. చెన్నుపల్లివారిపాలెం గ్రామాల్లో కృష్ణానది కరకట్ట కోతకు గురు కావడంతో జనసేన నాయకులు కమతం సాంబశివరావు దగ్గరుండి మరమ్మతులు చేయించారు. గమనించిన గ్రామస్తులు సాంబశివరావు ఆధ్వర్యంలో అప్పటికప్పుడు ఇసుక గోతాములు, కంకర బస్తాలను తెప్పించి కట్టపై వేసి వరద నీరు రాకుండా అడ్డుకట్ట వేశారు. ఎక్కడైతే కట్టలు బలహీనంగా ఉన్నాయో అక్కడే ఇసుక గోతాలు, మట్టి ఇతర సామాగ్రిని తరలించి కట్టలను పటిష్టం చేసే చర్యలు చేపట్టారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కరకట్టలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. వరదల సమయంలో తీర ప్రాంతాల ప్రజలు ముంపుకు గురవుతున్నారని అన్నారు. కరకట్టల పటిష్టతపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. వర్షాలకు పాము కాటుకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావం ఉధృతంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఈఒపిఆర్డి మల్లికార్జునరావు, చేన్నుపల్లివారిపాలెం సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపర్వైజర్ హిమబిందు

పోషకాహార అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కారంచేడు

పోషకాహారం మాసోత్సవాల్లో భాగంగా గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో మహిళలకు రక్తహీనత, గర్భవతులు, బాలింతలకు అవగాహన సోమవారం నిర్వహించారు. పౌష్టికాహారంలో వైవిద్య భరితమైన ఆహారం ఎలా తీసుకోవాలనే వివరించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులకు టిహెచ్‌ఆర్ పంపిణీ చేశారు. ఎవరు రక్తహీనతకు గురి కాకుండా అవసరమైన ఆహార ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం తల్లులతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్వైజర్ హిమబిందు, కార్యకర్తలు రాధా, శ్రీలక్ష్మి, రామ కుమారి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి - అద్దంకి

సెప్టెంబరు 5న గురుపూజోత్సవం సందర్భంగా విద్యా రంగంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించనున్నట్లు ట్రస్టు అధ్యక్షులు పుట్టంరాజు తెలిపారు. మండలంలో పనిచేస్తున్న కోవి మల్లికార్జునరావు, పాములపాటి రాజశేఖర్, సందిరెడ్డి శ్యామలాదేవి, శానంపూడి నాగమల్లిక, మానికొండ ధనలక్ష్మిను పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చేశారు. మారంవారి సేవాసదన్‌లో ఈ నెల 4న వీరికి పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరికి పురస్కారద్యవ్యంతో పాటు నూతన వస్త్రాలు, సన్మానపత్రం, మెమెంటో ఇచ్చి గౌరవించనున్నట్లు తెలిపారు.

ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న పవన్‌కళ్యాణ్ అభిమానులు


నగరంలో పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

జనసేన నాయకులు కమతం సాంబశివరావు ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం నిర్వహించారు. జొన్నవారి పాలెం, చెన్నుపల్లివారిపాలెం, పిరాట్లంక, గ్రమకంతం గ్రామంలో జనసేన జెండా ఎగురవేసి కేక్ కట్టింగ్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. కమతం సాంబశివరావు, కమతం విజయ్ కుమారి, కమతం రమాదేవి, ముత్తిరెడ్డి జయరామయ్య, దండా నాగేశ్వరరావు, చెన్నుపల్లి మల్లేశ్వరరావు, నీలి ప్రసాదు, ముత్తిరెడ్డి నవీన్, గాదె లక్ష్మణరావు, కంచి వెంకటేశ్వరరావు, బావిరెడ్డి వెంకయ్య బాబు, చాట్రగడ్డ స్టీవెన్సన్, కోట అశోక్ కుమార్, కందుల బ్రహ్మచింతరావు, బర్మా శివ గంగాధరరావు పాల్గొన్నారు.

రాసంశెట్టి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ఒకరోజు భోజనం ఉచితంగా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్యశాల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య పాల్గొన్నారు.

నగరం : ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 56వ పుట్టిన రోజు వేడుకలు జనసేన మండల అధ్యక్షులు గోపరాజు ఉదయకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్థానిక ఎస్ఎస్‌వి థియేటర్లో గబ్బర్ సింగ్ సినిమా ప్రదర్శిం చారు. సినిమా ప్రదర్శనకు ముందు బారి కేకు కోశారు. కొల గనివారిపాలెం, ఈదుపల్లి, పెద్దవరం, నగరం గ్రామాల్లో పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కటింగ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. మొక్కలు నాటారు.

పర్చూరు : జనసేన నాయకులు మన్నెం శ్రీకాంత్ సహకారంతో చీరాల సూట్కేర్ నెట్‌వర్స్ సేవియో ఆర్గనైజేషన్ రైట్ హాస్పటల్ ఆధ్వర్యంలో స్థానిక బాలికోన్నత పాఠశాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం సోమవారం నిర్వ హించారు. జనసేన ఇన్చార్జి పెదపూడి విజయ మాట్లాడు తూ జనసేన కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని అన్నారు. పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. స్థానిక బొమ్మల సెంటర్లో డొక్కా సీతమ్మ పేరుతో అన్న దానం చేశారు. జిల్లా సంయుక్త కార్యదర్శి ఎస్‌కె ఇంతియాజ్, కారంపూడి సందీప్ తేజ, కటారి సురేంద్ర, రంగిశెట్టి ఆంజనేయులు, ఆర్ రామాంజనేయులు, తులసి అప్పారావు, టి సునీల్, కె సురేంద్ర, తోట మణి, వి బాల, పాటశాల కరస్పాండెంట్ కృష్ణంశెట్టి రమేష్ బాబు, ఎ సతీష్, పి అశోక్, ఎల్ చందు, కె యశ్వంత్, ఎస్ కుమార్ పాల్గొన్నారు. పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన ఆయన వీరాభిమాని నలతోటి సుధాకర్ నాగులపాలెంలోని నాగుబడి రంగయ్య బధిరుల పాఠశాల్లోని 60మంది విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. పెద్ద కేజ్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. వైఎం డేవిడ్, అమిన్ బాష, వై జయరాజు, వి అబ్రహం, కె మార్కు, షేక్ కాలేష పాల్గొన్నారు.

వేమూరు : జనసేన చుండూరు మండల అధ్యక్షులు (సర్పంచ్) అమ్మిసెట్టి శ్రీరామ్ మూర్తి, ఇక్రుత్తి శ్రీను, మేక రామకృష్ణ, సుధ శ్రీను, సోమరౌతూ బ్రహ్మం, సోమరౌతు అనురాధ, సాయి, బీజేపీ ఇన్‌ఛార్జి మంద జనార్ధన్, వెలివేల సాంబశివరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు యల్లమాటి దాసు, పెనుమూడి రాంబాబు, మురాల వాసుదేవ్ గౌడ్, ఆలపాటి రాకేష్ పాల్గొన్నారు.


పర్చూరులో రక్తదానం చేస్తున్న జనసేన అభిమానులు


పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో వేమూరు నాయకులు


పాముకాటుకు గురైన యువకుడిన్ని పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్న ఎస్పీ తుషార్ డూడి

పాముకాటుకు గురైన యువకుడిని కాపాడిన ఎస్‌పి

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని ఆవులువారిపాలెం గ్రామంలో నివాసం ఉండే సారబత్తుని అనిల్ అనే వ్యక్తి సోమవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో వరద నీటిలో నడచుకుంటూ గేదెలకు గడ్డి వేయడానికి గడ్డి వాము దగ్గరికి వెళుతుండగా పాము కాటుకి గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ తుషార్ డూడి వేగంగా స్పందించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశా రు. పాము కాటుకు గురైన యువకుడిని పడవలో కొల్లూ రు లాకులు వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ ఎస్పీ అతడి గాయన్ని పరిశీలించి వెంటనే పోలీసు జీపులో హాస్పటల్‌కు తరలించారు. ఎస్పీ వేగంగా స్పందించడం వల్ల యువకుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.

ప్రమాదానికి గురైన బొలెరో వాహనం

ప్రజాశక్తి - చీరాల


చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ప్రమాదవశాత్తు బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో వాహనంలో ఉన్న కూలీలు గాయ పడ్డారు. చిన్నగంజాం మండలం కడవకుదురు జాతీయ రహదారిలో సోమవారం ప్రమాదం జరిగింది. చిన్నగంజాం మండలం కొండూరివారి పాలెంకు చెందిన 25 మంది కూలీలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వద్ద రొయ్యల చెరువులో పని నిమిత్తం వెళు తున్నబొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో 20మందికి గాయాలయ్యాయి. చిన్నగంజాం ఎస్ఐ ఎస్ రమేష్ క్షతగాత్రులను చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన కొండూరి శ్రీను, కొండూరి ఆంజనేయులు, కొండూరి కోటయ్యను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు చీరాల ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల బంధువులు అధిక సంఖ్యలో ఆసుపత్రికి చేరుకోవడంతో ఒక్కసారిగా రోదనలు మిన్నంటాయి. ఔట్ట్ పోస్టు పోలీసులు క్షత గాత్రుల నుండి వివరాలు సేకరించారు.


మాట్లాడుతున్న ఎంఇఒ సుధాకరరావు

ఉపాధ్యాయుల సర్దుబాటు

ప్రజాశక్తి - అద్దంకి

మండల స్థాయి సెకండరీ గ్రేడ్ టీచర్స్ వర్క్ అడ్జస్ట్మెంట్ కౌన్సిలింగ్ ఎంఇఒ సుధాకరరావు, గంగాధర రావు, బొమ్మనంపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. మండలం లో అదనంగా వున్న 33మంది టీచర్స్‌కు అవసరమైన 5మంది టీచర్లను అడ్జస్ట్మెంట్ చేశారు. ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల వర్క్ అడ్జస్ట్మెంట్ మండలంలో పూర్తయినట్లు తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో 17మందికి కొత్త ప్లేస్‌లో అడ్జస్ట్ చేశారు. త్వరలో వీరందరికి ఆర్డర్స్ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అన్ని టీచర్స్ యూనియన్ నాయకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తడిసిన పొలాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి


సూచనలు చేస్తున్న ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

మొక్కజొన్న పొలాల్లో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ రైతులకు సూచించారు. సింగరకొండపాలెం ఉత్తరం, అద్దంకి పొలాల్లో రైతులతో కలసి మొక్కజొన్న, వరి పంటలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. వరి పొలంలో నీటిని తీసివేసి 30కిలోల యూరియా, 15కిలోల ఎంఓపి అదనంగా వేసుకోవాలని చెప్పారు. బిఎల్బి వచ్చే అవకాశం ఉంది కనుక పొటాష్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. నేరుగా విత్తిన వరిలో నెల రోజుల్లోపు వున్న పంటలో మొక్కలు చనిపోయినట్లయితే అక్కడ ఒత్తుగా వున్నచోట మొక్కలు పీకి నాటుకోవాలని తెలిపారు. లేదా నారు తెచ్చుకొని నాటుకోవాలని సూచించారు. ఎలుకల ఉధృతి ఎక్కువయే అవకాశం వుంది కనుక తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్తి పొలంలో నీటిని తీసివేసి అంతర కృషి చేసి పొలం ఆరేలా చూడాలని తెలిపారు. మల్టీ-కె (13.0.45) 10 గ్రాములు లేదా పోలిఫీడ్ (19:19:19) 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు, 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. 90 రోజుల్లోపు వయసు వున్న పొలంలో బూస్టర్ డోసుగా 30కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ ఒక ఎకరాకు వేసుకోవాలని తెలిపారు. బోరక్స్ 1.5 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. గూడ, పూత రాలుతుంటే ప్లానోఫిక్స్ 1మిల్లీలీటర్లు 4.5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఆకుమచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది కనుక సిఓసి 30 గ్రాములు, ప్లాంటమైసిన్ 1గ్రాము 10లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కాయకుళ్ళు వున్నచోట ప్రొపైకానాజోలు 1మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

వరి సాగుకు నీళ్లు ఇస్తామని ప్రకటించాలి

ప్రజాశక్తి - పంగులూరు


డిప్యూటి తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

వరి సాగుకు అవసరమైన నీళు ్ళ ఇస్తామని ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని, మేజర్, మైనర్ కాలువల్లోని చెట్లను తొలగించి సాగునీరు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని, లస్కర్ పోస్టులను వెంటనే కాంటాక్టు పద్ధతిన తీసుకొని కాలువ పర్యవేక్షణకు ఇబ్బంది లేకుండా చూడాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. డిప్యూటి తహశీల్దారు ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ నాగార్జున సాగర్ డ్యాంలో నీరు పుష్కలంగా ఉండి లక్షలాది క్యూసెక్కుల నీటిని కిందకి వదులుతున్న ప్రభుత్వం జోన్ -2లో వరి సాగుకు నీరు ఇవ్వలేమని, రైతులు ఆరుదడి పంటలనే సాగు చేసుకోవాలని చెప్పటం అన్యాయం అన్నారు. గతంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 540అడుగుల నీరు ఉన్నప్పుడే జోన్ -2లో వరి సాగుకు నీరు ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు పట్టిసీమ, పులిచింతల ప్రాజెక్టులు కూడా లేవన్నారు. ఇప్పుడు పట్టిసీమ, పులిచింతల ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందుతుందని అన్నారు. జోన్ 2లో ప్రకాశం, బాపట్ల జిల్లాలు ఉన్నాయని, ఈ రెండు జిల్లాల్లో 1.81లక్షల ఎకరాలు స్థిరీకరించిన ఆయకట్టు ఉందని అన్నారు. ఆరుదడి కింద 2.49లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాల్సి ఉందని అన్నారు. రైతులు పల్లపు భూములు, చవిటి భూములు, వరి తప్ప ఏ పంట పండని 80 వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేస్తున్నారని అన్నారు. గత ఏడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో మాగాణి సాగు చేయలేదని అన్నారు. అందువలన ధాన్యం ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. పశుగ్రాసం కూడా ఇబ్బందిగా తయారైందని తెలిపారు. గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ సాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరున్న పరిస్థితుల్లో వరి సాగుకు నీరు ఇవ్వకపోతే రైతులు ఇబ్బంది పడతారని అన్నారు. ప్రభుత్వ తక్షణమే వరి సాగుకు నీరు ఇస్తామని ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆదుమ్ సాహెబ్, ఎర్రం గోపాలరెడ్డి, వెల్లటూరి హనుమంతరావు, అనంతారెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.


అధ్వన్నంగా యనమదల బస్టాండు

చెరువును తలపిస్తున్న రోడ్డు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల బస్ స్టాండ్ సెంటర్లో ఆర్ అండ్ బి రోడ్డుపై పెద్ద గుంట ఏర్పడింది. వర్షానికి నీళ్లు చేరి చెరువును తలపిస్తోంది. ఆ గుంటలో వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్టూరు, చిలకలూరిపేట వైపు రోడ్డు కలిసే చోట గుంట ఏర్పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీ అధికారులు సమస్యపై దృష్టి సారించి కనీసం ఎర్రమట్టయినా తోలించి ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు, వాహన చోదకులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సాల్మన్ కేరీవెస్లీని స్ఫూర్తిగా తీసుకోవాలి

ఘన నివాళులర్పించిన ఎస్పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరుడైన అద్దంకి సాల్మన్‌కేరీ వెస్లీని పోలీసులు స్ఫూర్తిగా తీసుకొని విధులకు పునరంకితం కావాలని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషులు డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రధాన భద్రత అధికారిగా విధులు నిర్వహిస్తూ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన అద్దంకి సాల్మన్ కేరీవెస్లీ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఒంగోలు చర్చి సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా ఎస్పి, పోలీస్ అధికారులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సాల్మన్ కేరీ వెస్లీ పోలీస్ శాఖ గౌరవం ఇనుమడింపచేసే విధంగా విధులు నిర్వహించారని, సమాజ రక్షణకు తమ సమయాన్ని, జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ప్రాణాలను సైతం అర్పించటం విధి నిర్వహణ పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి అమరుడైన ఆయనను పోలీసులు స్ఫూర్తిగా తీసుకొని.. వారివారి విధులకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సాల్మన్ కేరీ కుటుంబసభ్యులకు పోలీస్ శాఖ అన్ని విధాలా అండగా ఉంటుందని ఎస్పి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఎఎస్పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు వన్‌టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై.పాండురంగారావు, ఆర్‌ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్‌ఐలు కిషోర్ బాబు, బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఎస్పి దామోదర్

హమాలీలను వెనక్కి తీసుకురావాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం, పెసర్లంక గ్రామంలో వరదలలో చిక్కుకుపోయిన సివిల్ సప్లై హమాలీలు 16 మందిని వెంటనే వెనక్కి తీసుకురావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు సివిల్ సప్లైకార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ వరదలు వస్తున్నట్లు తెలిసి కూడా సివిల్ సప్లై కార్మికులను సరుకు అన్‌లోడ్ చేయించడానికి కష్ణానది తీరంలో ఉన్న గ్రామానికి పంపించటం అధికారుల ముందు చూపు లేకపోవటానికి నిదర్శనమన్నారు. కార్మికులు, వారి జీవితాల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పెసర్లంక గ్రామంలో శనివారం నుంచి నేటి వరకు హమాలీలతోపాటు ఇన్‌చార్జి కూడా ఉన్నారన్నారు. మొత్తం 17 మంది ఉంటే వారిని నేటి వరకు తీసుకురావటంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే అధికారులు కార్మికులను వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల గోపాలరావు, చంద్ర, నాగేశ్వరరావు, కొండలరావు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ప్రజాఫిర్యాదులు

సత్వరమే పరిష్కరించాలి

- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 69 అర్జీలు
- ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి రాతపూర్వక పిర్యాదులు/వినతులను జిల్లా ఎస్పి స్వీకరించి ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పి వారికి భరోసా ఇచ్చారు. అందిన ఫిర్యాదులపై ఎస్పి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఆయా ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. భాధితులకు న్యాయం అందించి ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎక్కువగా భూ/ఆర్థిక తగాదాలు, కుటుంబ సమస్యలు, అత్తరింటి వేధింపులు, ఉద్యోగ మోసాలు వంటి ఫిర్యాదులు ఉన్నాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..

- తాళ్లూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి, మరో ఐదుగురు వ్యక్తులు తక్కువ ధరకు ట్రాక్టర్లు ఇప్పిస్తామని చెప్పి రూ.2.50 లక్షలు తీసుకున్నారని ముండ్లమూరుకు చెందిన బాధితులు ఫిర్యాదు చేశారు. సంవత్సరం క్రితం రూ.2,50,000 తీసుకొని ట్రాక్టర్‌ను ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నారని వారు వాపోయారు.
- తన కుమారుడికి ఏపిఎస్ ఆర్టీసిలో ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసగించారని బేస్తవారిపేట మండలానికి చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. పర్మినెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తమ వద్ద నుండి రూ.3,50,000 తీసుకొని పర్మినెంట్ ఉద్యోగం ఇప్పంచకుండా తాత్కాలిక ఉద్యోగం ఇప్పించి మోసం చేసాడన్నారు. ఇచ్చిన డబ్బులు అడుగుతుంటే బెదిరిస్తున్నాడని వారు జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అదనపు ఎస్పి (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, ఒంగోలు తాలూకా సిఐ కె.అజయ్‌కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బివి శివరామకష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్‌ఐలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పి దామోదర్

వ్యాధుల రాకుండా జాగ్రత్తలు పాటించాలి

ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఒ డాక్టర్ పద్మజ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో తుపాన్, ప్రకృతి వైపరీత్యాలతో మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు ముదస్తు జాగ్రత్తలు పాటించాలని ఇన్‌ఛార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పద్మజ తెలియజేశారు.

- కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్ కలిపిన నీటిని మాత్రమే ఉపయోగించాలి.
- భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత సబ్బును ఉపయోగించి చేతులు శుభ్రం చేసుకోవాలి.
- ఈగల వాలిన ఆహార పదార్థాలు, చెడిపోయిన ఆహార పదార్థాలు గాని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, పానీయలు, చెడిపోయిన కూరగాయలు, పండ్లు, చేపలు, మాంసం తినరాదు.
- మలవిసర్జనకు తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు లేదా సామాజిక మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి.
- బహిరంగ ప్రదేశాలలో చెడిపోయిన ఆహార పదార్థాలు కాని, చెత్త చెదారాన్ని పారవేయరాదు.
- అప్పుడే వండిన ఆహార పదార్థాల్ని, తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.
- వండిన ఆహార పదార్థాలు, మంచినీటి గిన్నెలపై మూతలు వేయాలి.
- ఇంటి లోపల, బయట పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఏదైనా ఎవరైనా అనారోగ్యాన్ని గురైనట్లయితే సమీపంలోని వైద్య ఆరోగ్య సిబ్బందిని, ప్రాథమిక లేదా పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వెంటనే వైద్య సహాయాన్ని పొందాలి.
- ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా అందుబాటులో ఉన్న వైద్య ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి.
- ఒకటి లేదా 4 సార్లు నీళ్లతో కూడిన విరేచనమైతే ఆలస్యం చేయకుండా ప్రాథమిక లేక పట్టణ ఆరోగ్య కేంద్రంలోని వైద్యుని సంప్రదించి చికిత్స పొందాలి.
- ఒకవేళ వాంతులు, నీళ్ళ విరేచనాలు అవుతున్నట్లయితే వెంటనే ఓఆర్‌ఎస్ ద్రావణాన్ని తాగించాలి.
- ఇంటిలో గంజి, పలుచని మజ్జిగ, టెంకాయ నీళ్ళు వంటివి తాగించాలి.

మరిన్ని వివరాలకు మీ సమీపంలోని ఆశా కార్యకర్త, ఆరోగ్య కార్యకర్త, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యుని సంప్రదించాలన్నారు.

- అత్యవసరమైతే 108 అంబులెన్స్ సర్వీసుకు ఫోన్ చేసి సత్వర చికిత్సను పొందాలని ఇన్‌చార్జి డిఎంహెచ్‌ఒ సూచించారు.



నివాళులర్పిస్తున్న దామచర్ల

డేవిడ్‌రాజుకు దామచర్ల నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్రాజుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు నివాళులర్పించారు. సోమవారం రాత్రి ఒంగోలులోని క్లోపేట రెండో లైన్ లోనే పాలపర్తి డేవిడ్‌రాజు కుటుంబ సభ్యులను దామచర్ల పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఒంగోలు మేయర్ సుజాత పాల్గొన్నారు